
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి
5
శనివారం 27 డిసెంబర్ 2025

# సర్వే నంబర్ 555 కి రెడ్డి పాయె, నాయుడు వచ్చె





- కోడి ముందా గుడ్డు ముందా
- కమ్మూరు 555 సర్వే నంబర్ ఎన్ఓసి నకిలీనా..?
- తెరా వెనక రెడ్డి, తెర పైన నాయుడు
- రెడ్డి, నాయుడు మిలాకత్ ప్రభుత్వ భూమి స్వాహా

కూడేరు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
కూడేరు మండలం కమ్మూరు రెవెన్యూలో సర్వే నంబర్ 555 పై గత కొన్ని సంవత్సరాలగా రెడ్డి, నాయుడు, మిలాకత్ అయిపోయి 13.87 ఎకరాల భూమిని అంచలంచెలుగా, స్థానిక నకిలీ వ్యవహారాల్లో ఆరి తేరిన ముఠాను ఆశ్రయించి నకిలీ రిజిస్ట్రేషన్ లతో తెర వెనక బాగోతం నడుపుతున్నట్టుగా విక్రయాలు జోరుగా జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం, 555 సర్వేనెంబర్ కు ఇదివరలో పుట్టుకొచ్చిన ఎన్ఓసి కూడా నకిలీ ఇదే నాన్న అనుమానాలు బలంగా వినబడుతున్నప్పటికి అహూడ అనుమతులు ఎలా ఇచ్చారు అన్నదే సమస్యాత్మకంగా మారింది.రెవెన్యూ రికార్డుల్లో ఆర్ఎస్ఆర్ లో కూడా ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నప్పటికీ వ్యవసాయ భూమిని వ్యవసాయతర భూమిగా మార్చుడం పరిపాటిగా పెట్టుకుంటూ లేఔట్ వేసి సొమ్ము చేసుకుని ఊడయించడం, మరి ఉన్నపలంగా లే అవుట్లను చెరిపి వేయడం మరి వ్యవసాయేతర భూమిగా మార్చుకోవడం లాంటి నకిలీ వ్యవహారాలు చూస్తూ ఉంటే ఇక్కడ ఏదో గూడుపుఠాణి జరుగుతున్నట్లు ప్రజల్లో అనుమానాలు బలంగా వినపడుతున్నాయి. అయితే అసలు విషయానికొస్తే కొందరు పెద్దలు గ్రామాల్లోని రచ్చకట్టల మీద సరదాగా సంభాషించుకుంటున్నప్పుడు కోడి కనిపిస్తే చాలు... కోడి గుడ్డు కథ గుర్తుకొస్తోంది. అయితే కోడి ముందా గుడ్డు ముందా అనేది ప్రశ్న కూడా ఉదయించక మానదు. అయితే కోడి లేకుండా గుడ్డు రాదన్నది ఎంత నిజమో...555 సర్వేనెంబర్ కు నిజమైన ఎన్ ఓ సి రానిదే రిజిస్టర్ జరిగిందన్నది కూడా అంతే నిజం... అయితే ఎన్ఓసి వచ్చిందంటూ ప్రజల మధ్య చక్కెర్లు కొట్టిస్తూ అదే నిజమైన ఎన్ ఓ సి అని ప్రజలను నమ్మించి నకిలీ రిజిస్ట్రేషన్లతో చేతులు మార్చి లక్షల లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటూ ప్రజలను నెత్తిన కుచ్చు టోపీ పెట్టి అమాయక ప్రజలను సైతం మోసం చేయడానికి వెనకాడకుండా అవినీతి అక్రమాలకు తెర లేపుతున్నట్టు సమాచారం, ఒక ప్రభుత్వ భూమిలో ఇంత గూడుపుఠాణి జరుగుతాఉన్నా రెవెన్యూ అధికారులు మాత్రం నోరు మెదపకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అయితే మొన్నటి వరకు తెర వెనక రెడ్డి అనే ప్రకారం జోరుగా సాగి విక్రయాలు జరిపినప్పటికీ నేడు తెర పైకి నాయుడు అన్నట్టుగా రెడ్డి, నాయుడు ఇరువురు మిలాకత్ అయిపోయి స్థానిక నకిలీ వ్యవహారాల్లో ఆరితేరిన కొందరు భూ బ్రోకర్లను అంటగాగుతూ ప్రజలను బురిడీ కొట్టించి అక్రమంగా ప్రభుత్వం భూములను విక్రయిస్తూ సొమ్ము చేసుకోవడానికి సిద్ధమయ్యారు.

1. ఎన్ ఓ సి లేకుండానే రిజిస్టరా..?
ప్రభుత్వ భూములు క్రయవిక్రయాలు జరగకుండా నిషేధిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన తర్వాత నిషేధించకుండా రిజిస్టర్ జరపడం తీవ్రమైన నేరం క్రిమినల్ కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. రిజిస్టర్ చేసిన వారు సంబంధిత అధికారులదే బాధ్యత శిక్ష అర్హులు కానీ సర్వే నంబర్ 555 లో ఈ నిబంధనలు ఏవి పాటించడం లేదు ఎన్ఓసి లేకున్నా 2009 సంవత్సరంలో రిజిస్టర్ జరిపారు. 2019లో కొనుగోలు చేసిన వారు పేరిట మరి 2022లో ఎన్ఓసి పుట్టుకొచ్చింది. చట్ట ప్రకారం 18-6-1954 తేదీ నాటికి పట్టా పొందిన వారి వారసులకు మాత్రమే ఎన్ ఓ సి మంజూరు చేయవచ్చు. కానీ అలాంటిది వేరొకరికి ఎన్ఓసి ఎలా మంజూరు చేస్తారో అధికారులకే తెలియాలి.

2. అది నకిలీ ఎన్ఓసి.. యే
నాడు జిల్లా కలెక్టర్ మంజూరు చేసినట్టుగా ఎన్ఓసి పుట్టుకొచ్చింది. సర్వే నంబర్ 555 విస్తీర్ణం 13.87 ఎకరాలకు కేవలం 7 ఎకరాలకు మాత్రమే ఎన్ఓసి పుట్టించారు. మిగిలిన భూమి ఇంకా వివాదంలో ఉంది. ఈ భూమికి వారసులే తేలుకుంటే ఎన్ఓసి పుట్టుక రావడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది ముమ్మాటికి నకిలీ ఎన్ఓసి నే అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

3. సమగ్ర విచారణకు ప్రజాసంఘాల డిమాండ్
సర్వే నెంబర్ 555. 13.87 ఎకరాల భూమి ప్రభుత్వ భూమేనని దాని పరిరక్షించే బాధ్యతను రెవిన్యూ ఉన్నత అధికారులు తీసుకొని సమగ్ర విచారణ చేసి వారసులు లేని భూమి ని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్ కూడా ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. అయినప్పటికీ నకిలీ రియాల్టర్లు మాత్రం, కథనంలో పైన ప్రస్తావించినట్టుగా కోడిని చూడకుండా గుడ్డును మాత్రమే చూసిన గుడ్డు బాగుందనే భ్రమలో నకిలీ రియాక్టర్లు బ్రోకర్లు రెవెన్యూ అధికారులు ఆమ్లెట్ వేయడానికి సిద్ధమయ్యారు. మరి ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన బాధ్యత ఎవరిదో జిల్లా రెవెన్యూ అధికారులు చేర్చాలి

## అక్రమ ఆయుధాల సరఫరా మధ్యప్రదేశ్ గ్యాంగ్ ను అరెస్టు అనంత పోలీసులు





అనంతపురం, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
అనంతపురంలో జిమ్ నిర్వాహకుడు వద్ద గన్ దొరికడాన్ని జిల్లా ఎస్పీ శ్రీ. పి. జగదీష్, తీవ్రంగా పరిగణించారు. వెంటనే ఛేదించాలని ఆదేశించారు. దీంతో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాస రావు అద్వర్యంలో అనంతపురము 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీకాంత్ , అనంతపు-రము 3 టౌన్ పోలీస్ స్టేషన్ సి ఐ రాజేంద్ర నాథ్ యాదవ్, సిసిఎస్ సి ఐ శేషగిరి, బొమ్మనహల్ ఎస్ఐ ఎస్.నబీ రసూల్ అనంతపురము 2 టౌన్ పిఎస్ ఎస్ఐ సి . ఋషేంద్ర బాబు, సిసిఎస్ సిబ్బంది, 2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు. జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక పోలీసు బృందంతో కలసి నిన్న సాయంత్రం పక్కా రాబడిన సమాచారంతో స్థానిక ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ సమీప ప్రాంతంలో ముగ్గురు నిందితులను పోలీసు బృందాలు అరెస్టు చేశారు.

అక్రమ ఆయుధాల సరఫరా వెనుక ఉన్న ఇతర వ్యక్తులను గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ గారు పేర్కొన్నారు.

ముఠా నేపథ్యం :

ఈ కేసులో పట్టుబడిన ముగ్గురు నిందితులు పరస్పర పరిచయాలతో కూడిన అక్రమ ఆయుధాల సరఫరా ముఠాగా పనిచేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. రోహిత్ పర్మార్ మరియు శివం సింగ్ పరిహార్ లు గత కొన్ని సంవత్సరాలుగా గ్వాలియర్%-%మొరేనా ప్రాంతాల్లో గుర-త్తుతెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరకు కంట్రీ మేడ్ గన్స్ మరియు బుల్లెట్స్‌ను కొనుగోలు చేసి, వాటిని ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

అనంతపురంకు చెందిన నల్లి రాజశేఖర్ రెడ్డి స్థానికంగా జిమ్ నిర్వహిస్తున్నాడు. ఇతను 3 సంలు క్రితం పంజాబ్ లోని జలంధర్ లో జిమ్ పరికరాలు కొనడానికి వెళ్లినప్పుడు రోహిత్ పర్మార్, శివం సింగ్ పరిహార్ ఏదీరజ్ లతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో జిమ్ కు వచ్చే వాళ్ళలో ఎవరైనా ఇబ్బంది పెడితే వారిని బెదిరించడానికి గన్ అవసరమని భావించిన నల్లి రాజశేఖర్ రెడ్డి మిగితా ఇద్దరు నిందితులైన రోహిత్ పర్మార్, శివం సింగ్ పరిహార్ ఏదీరజ్ లతో కలిసి గన్ కొనుగోలు చేశాడు. నల్లి రాజశేఖర్ రెడ్డి ఆ గన్ ను తన వద్ద అక్రమంగా పెట్టుకున్న విషయం లో అనంతపురము 2 టౌన్ పోలీసు స్టేషన్ లో 12.12.2025 వ తేదీ కేసు నమోదు చేశారు. స్థానిక పరిచయాలు, వ్యాపార సంబంధాలను ఉపయోగించుకొని ఆయుధాల విక్రయానికి మిగితా నిందితులకు సహకరించినట్లు విచారణలో వెల్లడైంది.

ఒక్కో గన్ పై రూ. 20 నుండీ 30 వేలు అక్రమ ఆదాయం వస్తుందనే దురాశ ...

నిందితుల విచారణలో వెల్లడించిన విషయాలలో భాగంగా...ఒక్కో కంట్రీ మేడ్ గన్‌ను మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో సుమారు రూ.40,000 నుండి రూ.50,000 వరకు కొనుగోలు చేసి, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విక్రయిస్తే ఒక్కో గన్‌పై రూ.20,000 నుండి రూ.30,000 వరకు అక్రమ లాభం పొందే అవకాశం ఉన్నట్లు వారు భావించారు. ఇదే ఆశతో ఎక్కువ సంఖ్యలో గన్స్‌ను తెప్పించి విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. ఈక్రమంలోనే ముగ్గురు పోలీసులకు చిక్కారు.

జిల్లా ఎస్పీ గారి హెచ్చరిక :

జన సంచార ప్రదేశాల్లో అక్రమ ఆయుధాల కలిగి ఉండటం మరియు వినియోగించడం తీవ్రమైన నేరమని... ఇటువంటి ఘటనలను ఏ మాత్రం సహించబోమని, నేరస్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. అక్రమంగా తుపాకులు విక్రయించటం వల్ల నేరాలు పెరిగే ప్రమాదం ఉండటంతో పాటు, ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని, ఇటువంటి ముఠాలపై నిరంతర నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా అక్రమ ఆయుధాల సరఫరా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా చర్యలు కొనసాగుతాయని తెలిపారు

అరెస్ట్ అయిన ముఠా వివరాలు :

1) రోహిత్ పర్మార్ (24 సం.) %-% మొరేనా జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం

2) శివం సింగ్ పరిహార్ (25 సం.) %-% మొరేనా జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం
3) నల్లి రాజశేఖర్ రెడ్డి (32 సం.) %-% అనంతపురం నగరం

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి. ఆర్డీవో సువర్ణ



పుట్టపర్తి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి సూచించారు.
సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పుట్టపర్తి ఎంఎల్ఏ శ్రీమతి పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జీకి తగిన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలను కార్యాలయం చుట్టూ అనవసరంగా తిప్పుకోవద్దని సూచించారు. ఒక గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీ మళ్లీ గ్రీవెన్స్ లో రాకూడదని తెలిపారు. రెవిన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వస్తున్నాయని ఈ విషయంపై తాహసిల్దారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటికి పరిష్కారం చూపాలని కోరారు. కొంతమంది రెవెన్యూ అధికారులు రెవిన్యూ సమస్యల పైన వాస్తవాలు తెలియజేయకుండా ప్రజలను కార్యాల చుట్టూ అనవసరంగా తిప్పుకుంటూ ఇబ్బంది పెట్టడం మంచిది కాదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావతమైతే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఆర్డీఓ సువర్ణ,ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,స్థానికప్రజా ప్రతినిధులు,కొత్త చెరువు,పుట్టపర్తి ,బుక్కపట్నం మండలాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. రెవిన్యూ ,విద్యుత్ , ఆర్ డబ్లూ ఎస్, వ్యవసాయం ,గ్రామీణాభివృద్ధి ,వెలుగు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## రాకెట్ల పీహెచ్‌సీలో ఫిజియోథెరపీ శిక్షణా కార్యక్రమం



ఉరవకొండ, డిసెంబర్ 26 అనంత ప్రభ)
రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫిజియోథెరఫీపై అవగాహనతో పాటు ప్రాక్టికల్ శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డా. పావని ఆధ్వర్యంలో జరిగింది.
ఈ శిక్షణా కార్యక్రమానికి నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) నుండి సీనియర్ ఫిజియోథెరఫీ వైద్యులు డా. రమేష్, డా. రమేష్ హాజరై ఫిజియోథెరఫీ యొక్క ప్రాధాన్యతను వివరించారు. వెన్నునొప్పి, రోడ్డు ప్రమాదాల్లో గాయపడటం, కండరాలు%-%ఎముకల సంబంధిత సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఫిజియోథెరఫీ చికిత్సల ద్వారా సమ-ర్థవంతంగా నయం చేయవచ్చని వారు తెలిపారు.
అలాగే వివిధ రకాల వ్యాయామాలు, చికిత్సా విధానాలను ప్రత్యక్షంగా సాధన చేసి చూపించి, రోగులకు ఏ విధంగా సూచనలు ఇవ్వాలో ఆరోగ్య సిబ్బందికి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫిజియోథెరఫీ సేవలు ఎంతో ఉపయోగకరమని, పీహెచ్‌సీ స్థాయిలో ఈ చికిత్సలపై అవగాహన పెరగడం వల్ల రోగులకు మెరుగైన సేవలు అందించవచ్చని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగరంగాయ్య, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎం ఎల్ హెచ్ పి/సి హెచ్ ఓలు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.

AP 4PG 27 12 2025 SATURDAY qxp_Layout 1 27-12-2025 06:28 AM Page 2



## వైకుంఠ ఏకాదశి మహోత్సవ ఏర్పాట్లపై చర్చ



యాడికి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈ నెల 30వ తేదీన జరగనున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు ఆలయ ప్రధాన అర్చకులు హరి స్వామితో కలిసి చర్చించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు, అలంకరణలు, భక్తుల సౌకర్యాల ఏర్పాట్లపై వివరంగా చర్చించగా, భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ వైకుంఠ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు హరి స్వామి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, విశ్వనాథ్, మండల కన్వీనర్ దడియాల ఆది, కోడూరు నీలకంఠ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## సిఐటియు మహాసభల విజయానికి నాయకుల పిలుపు




యాడికి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన జీపూజాతా కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా యాడికి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్వీ. నాయుడు, జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పుల్లన్న, మల్లేష్, సీఐటీయూ యాడికి మండల ప్రాజెక్టు లీడర్ మహాలక్ష్మి పాల్గొని జీపూజాతాకు మద్దతు తెలిపారు. సీఐటీయూ నాయకులు బషీర్ అహమ్మద్, మాయకుంట్ల మోహన్, పెద్దన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జీపూజాతా ద్వారా కార్మికుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు

## 135 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



యాడికి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండలంలోని దైవాలమడుగు గ్రామ సమీపంలో గురువారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. తాడపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరికి అందిన సమాచారం మేరకు ఆయన ఆదేశాలతో ప్రత్యేక బృందం తనిఖీలు చేపట్టగా, ఒక లారీలో అక్రమంగా తరలిస్తున్న దాదాపు 135 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని యాడికి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. యాడికి మండలం దైవాలమడుగు గ్రామానికి చెందిన వనిత పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు వనితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## పంపునూరు సుబ్రహ్మనేశ్వర్య స్వామి ని దర్శించుకున్న కమ్మూరు నాగరాజు



అనంతపురం, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పంపనూరు లోని ప్రసిద్ధ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయములో స్వామి మరియు అమ్మవారి ఉత్సవ విగ్రహ ఊరేగింపులోను, అభిషేకం మరియు కళ్యాణోత్సవ కార్యక్రమాలలో పాల్గొని అనంతరం టీడీపీ అనంతపురం జిల్లా నూతన అధ్యక్షుడు శ్రీ పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీధర్ చౌదరి గార్లకు శుభాకాంక్షలు తెలియచేసి వారిని సన్మానించిన టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు...

## గ్రామాల అభివృద్ధిపై జెడ్పి సీఈవో శివశంకర్ ఆదేశాలు



యాడికి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని జెడ్పి సీఈవో శివశంకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన యాడికి మండలంలోని నగరూరు, భోగాలకట్ట, వెంగన్నపల్లి గ్రామాల్లో పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని డంపింగ్ యార్డులను కూడా పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. చెత్తను రోడ్లపై వేయకుండా తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ వాహనాలు వచ్చినప్పుడు అందజేయాలని తెలిపారు. మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే వెంగన్నపల్లి గ్రామంలో సచివాలయ భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరరాజు, నగరూరు సర్పంచ్ భోగాతి రుక్మాంగాదరెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## యాడికిలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



యాడికి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని యాడికి నాలుగో సచివాలయానికి చెందిన పెద్దపేట గ్రామంలో చేపట్టారు. ఇంటింటికి వెళ్లి గృహాల పరిసరాలలోని తొట్లలో లార్వా పరిశీలన చేపట్టగా, లార్వా ఉన్న చోట్ల నీరు నిల్వ లేకుండా తొట్లను శుభ్రం చేయించారు. అలాగే ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించి, జ్వరం ఉన్నవారు తప్పనిసరిగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పాటించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. తాగి పడేసిన టెంకాయ బొండాలు, టీ కప్పులు, రిఫ్రిజిరేటర్ వెనుక భాగంలోని బాక్సులు, ఇంటి ఆవరణలోని పూల కుండీలు, పాత టైర్లు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ నీరు ఉన్నచో వెంటనే తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాడికి మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, మేల్ హెల్త్ మద్దిలేటి, ఆశా కార్యకర్త మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## 33 మంది లబ్ధిదారులకు రూ.19.55 లక్షల ఆర్థిక సహాయం



శింగనమల, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేద, నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 33 మంది లబ్ధిదారులకు రూ. 19,55,401/- విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్వయంగా లబ్ధిదారుల చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు ఆపద సమయంలో ప్రభుత్వం అండగా నిలవడమే సీఎం రిలీఫ్ ఫండ్ ఉద్దేశమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే సహాయం అందజేస్తోందని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, శింగనమల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ స్పష్టం చేశారు

## దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో బాధితుడికి ఆర్థిక సాయం



తాడిపత్రి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

నూర్ భాషా (దూదేకుల) కులస్థుడైన డి.ముష్కిన్ బేల్దారి కూలి పనికి పోయి 15 వతేదీన, ఇంటి పైనుండి కాలుజారి క్రిందపడి, కాలుకు బలమైన గాయాలయ్యాయి,దీంతో తాడిపత్రిలోని ఆర్టీసీ ఎంఎం బస్టాండ్ దగ్గర ఉన్న శ్రీ సాయి లక్ష్మి హాస్పిటల్ లో కాలుకు ఆపరేషన్ చేయించుకొని, తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు, నిరుపేద కుటుంబానికి ముష్కిన్ కు ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుట కొరకు, మన నూర్ భాషా దూదేకుల సేవా సంఘం వారిని ఆర్థికంగా సహాయం చేయమని అడగడంతో ఇతనికి ఆపరేషన్ కొరకు మన సంఘం ఆధ్వర్యం లో బుధవారము టైలర్స్ కాలనీలో ఉన్న డి ముష్కిన్ ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అంద జేశారు,ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దూదేకుల కోటేగంటి హుస్సేన్ పీరా, సెక్రెటరీ వి .హుస్సేన్ పీరా, ట్రెజర్ గూడూర్ మహబూబ్ సాబ్, గౌరవ అధ్యక్షులు కోటేగంటి నబి రసూల్, కాకర్ల హస్సేన్ ,కాకర్ల హుస్సేన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## ఎర్రజెండా కు శతాబ్ది ఉత్సవాలు నిర్వహించిన సిపిఐ




ఆత్మకూరు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో పేదల గుండె చప్పుడు సీపీఐ ఎర్రజెండా వందసంవత్సరాల వేడుకల సంధర్భంగా ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఊర్లోసనప, పంపనూరు, గొరి దిండ్లతండా, పాపం పల్లి, మండల కేంద్రంలో నందు అధ్యక్షత మండల కార్యదర్శి బండారు శివ,జరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులు రాప్తాడు నీయోజకవర్గ సహయ కార్యదర్శి నీళ్ళ పాల రామకృష్ణ భారతకమ్యునిస్టుపార్టీసీపీఐ ఎర్రజెండాను అవిష్కరించడముజరిగింది. సిపిఐరాప్తాడునీయోజకవర్గ సహాయకార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ మండల కార్యదర్శి బండారు శివ

మాట్లాడుతూ

సిపిఐ పార్టీ100 సంవత్సరాలు అయ్యి 101 సంవత్సరంలోకి పడుతున్నాది అందువల్ల న దేశవ్యాప్తంగా సిపిఐ అభిమానులు కార్యకర్తలు నాయకులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఒక పండగ మాత్రి జరుపుకుంటున్నారుమండల వ్యాప్తంగా ఐదు ఊర్లో సిపిఐ జెండా ఎగురవేసిన

ఈ కార్యక్రమంలో

గొరి దిండ్ల శాఖ కార్యదర్శి గోపాల్ నాయక్, పాపం పల్లిశాఖ కార్యదర్శి గోవిందు, పంపనూరు శాఖ కార్యదర్శి ముత్యాలప్ప రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, పూజారి తులసేనాయుక్, నాగరాజు నాయక్, తులసి నాయక్, మహిళా మండల సమైక్య మండల నాయకురాలు సరస్వతి, నల్లమ్మ, లక్ష్మీదేవి,కృష్ణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్థిక శాఖ మంత్రి



ఉరవకొండ, డిసెంబర్ 26 అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు విజయవాడలో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పద్మావతి %-% డైరెక్టర్ , శైలజ %-% పీడీ (డీఆర్‌డీఏ)తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పురోగతిపై మంత్రి విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల బలోపేతం, పేదల జీవనోపాధి పెంపు, గ్రామీణాభివృద్ధి పనులు, మహిళా సాధికారత కార్యక్రమాల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి సూచించారు.

అలాగే నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పాలన సాగించాలని మంత్రి పయ్యావుల కేశవ్ గారు తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి



ఆత్మకూరు డిసెంబర్ 26 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు లోని ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయములో అమ్మవారి ఉత్సవ విగ్రహ ఊరేగింపులోను, అభిషేకం మరియు కళ్యాణోత్సవ కార్యక్రమాలలో టీడీపీ అనంతపురం జిల్లా నూతన అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన టీడీపీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, మూడోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గుండారపు శ్రీధర్ చౌదరి ని తెదేపా నాయకులు నాయకులు కమ్మూరు నాగరాజు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు వారి సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నముస్తూరు గ్రామంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ - భద్రతపై ప్రత్యేక దృష్టి



ఉరవకొండ, డిసెంబర్ 26 అనంత ప్రభ)

జిల్లా ఉన్నతాధికారుల స్పష్టమైన ఆదేశాల మేరకు ఉరవకొండ మండలం చిన్నముస్తూరు గ్రామంలో బుధవారం పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఉరవకొండ యూపీఎస్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గ్రామాన్ని పూర్తిగా చుట్టుముట్టి, అనుమానాస్పదంగా గుర్తించిన ఇళ్లలో సోదాలు చేపట్టారు.

గ్రామంలో శాంతిభద్రతలు భంగం చెందకుండా ఉండటం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, నేరాలను ముందస్తుగా నివారించడమే ఈ తనిఖీల ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు. సోదాల సందర్భంగా నివాసితుల వివరాలు నమోదు చేసి, అవసరమైన పత్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రజల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని, గ్రామాల్లో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు కొనసాగిస్తామని చెప్పారు. గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని, ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## సర్పంచ్ అత్త మృతి



ఉరవకొండ : డిసెంబర్ 26 (అనంత ప్రభ)

విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అత్త సుంకమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. లో బీపీ సమస్యతో కొంతకాలంగా బాధపడుతున్న ఆమె శనివారం ఆకస్మికంగా కన్నుమూసినట్లు ఆమె కుమారుడు రాజశేఖర్ తెలిపారు.

ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో ఆమె నివాసానికి చేరుకుని మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుంకమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటుగా మారిందని పలువురు విచారం వ్యక్తం చేశారు.

ఆమె మరణంతో పాల్తూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## సీనియర్ పాత్రికేయులు బసప్పకు ఆర్థిక చేయుత



పుట్టపర్తి, డిసెంబర్ 26 అనంత ప్రభ)

గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్ట్ బసప్పకు ఏపీయూడబ్ల్యూజే శ్రీ సత్యసాయి జిల్లా శాఖ తరపున ఆర్థిక చేయూతను అందించడం జరిగింది. ఈ మేరకు పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా సీనియర్ పాత్రికేయులు బసప్ప స్వగృహంలో ఇందుకు సంబంధించిన చెక్కును అందించడం జరిగింది. ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ నిధి నుండి 20 వేల రూపాయలు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తమవంతుగా ఐదువేల రూపాయల నగదును అందజేశారు. బసప్ప గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాత్రికేయుని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చికిత్స పొందిన ఖర్చులను సీఎం సహాయ నిధి నుండి అందిస్తామని ఎలాంటి భయం అక్కర్లేదనీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. విలేకరి వృత్తిలో ఎంతో కాలంగా కొనసాగుతూ, అందరి మన్ననలు పొందున్నారని తెలిపారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న అనంత జిల్లా నూతన టిడిపి అధ్యక్షుడు



ఆత్మకూరు, డిసెంబర్ 26 (అనంతప్రభ)
ఆత్మకూరు మండలంలోని పంపనూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అనంతపురం జిల్లా నూతన టిడిపి అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి టిడిపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర, శ్రీవల్లి దేవసేన కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయ వేద పండితులు పూల నాగరాజుకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయంలో కొలువు తీరని మంజునాథ స్వామి, పార్వతి దేవి అమ్మవారుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతు సుబ్రహ్మణ్య షష్టి రోజున ఆ దేవదేవుని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమార స్వామి, టిడిపి వాల్మీకి బోయ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు మణిరవి, సుబ్రమణ్య స్వామి ఆలయ ఈవో బాబు, ఆలయ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్, నాగేశ్వర్ రెడ్డి, ప్రసాద్ నాయక్, గోవింద నాయక్, బాలా నాయక్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ టసీపీఐఊకు వందేళ్ళు శింగనమల మండల కేంద్రములో ఘనంగా ఎర్రజెండా పండుగ



శింగనమల, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
శింగనమల సీపీఐ మండల కేంద్రములో మండలకార్యదర్శి మధుయాదవ్ అద్యక్షతన సీపీఐసీనియర్ నాయకులువెంకటరెడ్డి సీపీఐ ఎర్రజెండాను ఎగురవేయడముజరిగింది. సీపీఐమండలసహయకార్యదర్శి చేనేతమధు కేకుకట్ చేయడముజరిగింది.సీపీఐ
పార్టీలో పనిచేసి మరణించిన కుటుంబసభ్యులకు మండల సహయకార్యదర్శి చికెన్ బాషా సన్మానము చేయడము జరిగింది.
ఈ కార్యక్రమములో ముఖ్యఅథితులుగాపాల్గొని సీపీఐ నీయోజకవర్గ సహయకార్యదర్శి డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,

పేద బడుగు బలహీనవర్గాల కోసము వంద సంవత్సరముల క్రితము 1925 డిసెంబర్ 26 తారీఖున ఉత్తర ప్రదేశ్ కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవర్భించడము జరిగినది అప్పటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వేచ్ఛ సమానత్వం కావాలని పోరాటం చేసి దేశం నుంచి బ్రిటిష్ పాలకులు వెళ్లిపోవాలని స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది సీపీఐ నాయకులు కార్యకర్తలు అశువులు బాసినారు స్వాతంత్రోద్యోములోశ్రామిక ప్రజలను సమీకరించి మహోజ్వోల పోరాటాలను సిపిఐ నిర్వహించడంలో ముఖ్య కీలకపాత్ర వయించింది భూసస్కరణల చట్టం కోసం భూమిలేని నిరుపేదలకుభూ పంపిణీ కోసం కూడు గుడ్డ నీడ అనే నినాదంతో సీపీఐపార్టీ ఎన్నో పోరాటాలు నిర్వహించి పేదలకు పంపిణీ చేసి వారు పట్టాలను కూడా పంపిణీ చేయించడంలో కమ్యూనిస్టు పార్టీ కీలకపాత్ర వహించింది ప్రజలందరికీ విద్యా వైద్యం ప్రభుత్వమే అందించాలని శాశ్వత నివాసాలు కల్పించాలని ఉపాదీహకు, అడవులపై గిరిజన హక్కు, దేశంలో ప్రభుత్వ పాలన గురించి తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టంతోపాటు అనేక పోరాటాలలో విజయం సాధించింది దేశంలో కుల, మత,అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిందివేర్పాటుశక్తులకు దాడులకుబలి అయ్యారు కమ్యూనిస్టులు కృషి ఫలితంగానే ఆహారకు చట్టం అటవిహక్కులు చట్టం అనేకమైన చట్టాలు దేశంలో రూపాంతరం చెంది ఎర్ర జెండా సుదీర్ఘ పోరాటాల ఫలితంగా దేశంలో సామాన్య ప్రజలకు శ్రామిక వర్గాలకు ఎంతో ప్రయోజనం కలిగింది ఆనాటి సాధించుకున్న అనేక హక్కులను ఈ బీజేపీ మతతత్వ పార్టీ అడ్డదారుల్లో చట్టాలను నిర్వీర్యం చేసుకుంటూ శ్రామిక వర్గాల పైన దోచుకోవడానికి కార్పొరేట్ వర్గాలకు ప్రయోజనాలు కలిగించే విధంగా చట్టాలు తయారు చేసుకుంటూ పేదలను పేదలుగా మార్చి కార్పోట్ రంగానికి దాసోహమై సంపదంత పెట్టుబడి వాళ్లకు ధారా దత్తం చేస్తున్నది అందుకోసం వందేళ్ళ ప్రస్థానంలో అనేక పోరాటాలు చేసి అమరులైన త్యాగాలను మననము చేసుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు రూపుదిద్దుకుని సీపీఐపార్టీ ఎర్రజెండాను ముందుకు తీసుకెళ్తామని ఎర్ర జెండా సాక్షిగా ముందుకు పోతాం.
ఈ కార్యక్రమంలో సీపీఐనాయకులు నారప్ప , చంద్రశేఖర్ ,బయన్న, ఓబులపతి ,మునిస్వామి, రామ సుబ్బారెడ్డి, రూప్ల నాయక్, జయరాం నాయక్,నాగభయన్న,నారాయణస్వామి,గమ్మాబాయి, తిరుపాలమ్మ,నాగలక్ష్మి,చెన్నప్ప,తాతయ్య,నాగేశ్, రెడ్డి,బాషా,వేంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత విషయంలో అత్యంత కఠినంగా ఉండండి



పుట్టపర్తి, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
శాంతి భద్రత విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని అత్యంత కఠినంగా వ్యవహరించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి సబ్ డివిజనల్ పోలీస్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజవర్గంలో శాంతి భద్రతలపై పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ నల్లమాడ సిఐ శ్రీనివాసులు ,పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్, ఆమడ గూరు మండల ఎస్ ఐ గోపాల్ కృష్ణ ,పుట్టపర్తి రూరల్ ఎస్సై క్రాంతి లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , నియోజకవర్గంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా పోలీస్ శాఖ పనిచేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోనీ గ్రామాల్లో ఎక్కడ ఫ్యాక్షనిజం రౌడీయిజం మహిళలపై,బాలికలపై అఘాయిత్యాలకు తావు లేకుండా అత్యంత కఠినంగా పోలీస్ శాఖ పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడ జూదం ,మట్కా ,వ్యభిచారం, క్రికెట్ బ్యాటింగ్ , ఆన్ లైన్ బెట్టింగ్ , సైబర్ నేరాలు పూర్తిగా కట్టడి చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. రాత్రి వేళలో పోలీస్ గస్తీ నిర్వహించి దొంగతనాలు లేకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లకు సమస్యలపై వచ్చిన ప్రజలకు తక్షణం సమస్య పరిష్కారానికి పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులంటే ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాంతిభద్రత విషయంలో అత్యంత కఠినంగా ఉంటారని ఈ సందర్భంగా పోలీస్ శాఖ గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి గొడవలు ఘర్షణలు లేకుండా పోలీస్ శాఖ నిష్పాక్షపతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వందేళ్ల ఘన పోరాట చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ - జిల్లా సిపిఐ కార్యదర్శి పి. నారాయణస్వామి



ఉరవకొండ, డిసెంబర్ 26 అనంత ప్రభ)
వంద సంవత్సరాల ఘనమైన పోరాట చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పి. నారాయణస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గన్నే మల్లేష్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, పార్టీ నాయకులు అజయ్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి మాట్లాడుతూ%
%1925లో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, అనేక మంది ప్రాణత్యాగాలు చేసిన ఘన చరిత్ర కలిగి ఉందన్నారు. నాటి నుంచి నేటి వరకు పేదలు, మధ్యతరగతి ప్రజల పక్షాన నిలబడి ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నో విజయాలను సాధించిందన్నారు.
ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలతో ముందుకెళ్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానిస్తూ, రాజ్యాంగ విలువలను ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజా మద్దతుతో కాకుండా ప్రతిపక్ష ఓట్ల తొలగింపు, ఈవీఎంల ట్యాంపరింగ్ వంటి పద్ధతుల ద్వారా అధికారంలోకి వస్తోందన్నారు.
మతోన్మాద విధానాలతో ప్రజాస్వామ్య వ్యవస్థలకు ముప్పు తెస్తున్న బీజేపీ%–%ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ ఈరోజు దేశానికి స్వాతంత్ర్యం తామే తెచ్చినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీల త్యాగాలు మరవలేనివని పేర్కొన్నారు.
దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ అంటరానితనం, కుల వివక్ష కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని అన్నారు. ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.
కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉరవకొండ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి చట్టసభలలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.
పార్టీ సీనియర్ నాయకులకు ఘన సన్మానం
సిపిఐ పార్టీ శతవసంతాల వేడుకల సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన సీనియర్ నాయకులు, వారి కుటుంబ సభ్యులను పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, పార్టీ నాయకులు సుల్తాన్, అశేన్ భాష, నాగేంద్ర, సంగప్ప, రమణప్ప, అస్వర్తమ్మ, శ్రీధర్, బండయ్య, బసవరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చందు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు









## అరుదైన మౌలిక నీలం పసుపు



### కొబ్బరినూనె,కరివేపాకుతో నూనె..

కొబ్బరినూనె గురించి తెలియని వారు ఉండారు. దీనిలోని పోషకాలు ఆయుర్వేదం ప్రకారం జుట్టుని సంరక్షిస్తుంది. ఇందులో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టు షాఫ్ట్‌లోకి చొచ్చుకుపోయి ప్రోటీన్‌లా పని చేస్తుంది. ఇక కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టుని పెరిగేలా చేస్తాయి. ఈ రెమిడీని ఉపయోగించడానికి పాన్‌లో కొబ్బరినూనెని వేడి చేసి కొన్ని తాజా కరివేపాకులు వేయండి. దీన్ని వేడి చేసి చల్లారనివ్వండి. దీనిని జుట్టుకి మసాజ్ చేయండి. ఓ రాత్రంతా అలానే ఉంచొచ్చు. లేదా 30 నిమిషాల పాటు ఆగిన తర్వాత షాంపూ చేయండి.

### భృంగరాజ్..

భృంగరాజ్.. ఈ మధ్యకాలంలో ఎక్కువ పాపులర్ అవుతున్న మూలిక ఇది. ఇప్పుడంటే సిటీల్లో ఉన్నవారికి తెలుస్తుంది. కానీ, అంతకుముందు గ్రామాల్లోని వారికి ఇది తెలుసు. ఈ చెట్టులో ఎక్కువగా ఐరన్, విటమిన్ ఇ, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తాయి. నూనెలో ఈ ఆకులు వేసి మరిగించి అది గోరువెచ్చగా అయ్యాక తలకి రాసుకోవాలి. ఇది స్కాల్ప్‌ని బలంగా చేస్తాయి. నిద్రపోయే ముందు తలకి రాయడం వల్ల జుట్టు రాలే సమస్యలు తగ్గుతాయి.

### ఉల్లిపాయ రసం..

ఉల్లిపాయ రసం కూడా జుట్టు పెరిగేలా చేస్తుంది. దీనిలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి జుట్టుని బలంగా చేస్తుంది. ఉల్లిరసాన్ని కొబ్బరి నూనెలో కలిపి అందులోనే మందార, కరివేపాకు ఇతర మూలికలు వేసి ఆయిల్‌ని మరిగించి గోరువెచ్చగా అయ్యాగా తలకి రాయాలి. దీని స్కాల్ఫ్, హెయిర్‌కి మసాజ్ చేయాలి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచండి.

### ఉసిరి పొడి..

ఉసిరి పొడిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని రాయడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్‌ని ఉత్పత్తి చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. అందుకోసం ఉసిరి ప్యాక్ వేసుకోవచ్చు. ఉసిరిపొడిని నీటితో కలిపి జుట్టుకి ప్యాక్ వేసుకోవాలి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గి బాగా పెరుగుతుంది.

## కడుపులో మంటగా ఉందా? ఈ ఆయుర్వేద చిట్కాలతో వెంటనే ఉపశమనం

ఛాతిలో లేదా కడుపులో మంట, కడుపు ఉబ్బరంగా అనిపించడాన్ని గ్యాస్ ప్రాబ్లం అని చెబుతుంటాం. మనలో ఎవరో ఒకరు ఈ సమస్యను ఏదో ఒక సందర్భంలో ఎదుర్కొనే ఉంటాం. కడుపులో గ్యాస్ చేరినపుడు భుక్తాయాసంగా ఉంటుంది. గ్యాస్ పైకి లేదా పక్కలకు విస్తరించినపుడు రకరకాలుగా నొప్పి కూడా వస్తుంది. దీని కోసం మాములుగా యాంటీసీడ్స్(%ూాత్ఖుఎఅఎం%) వాడుతుంటారు. ఇవి ఎక్కువ కాలం పాటు వాడితే కిడ్నీల మీద దుష్ప్రభావం పడుతుంది. అలా అని మందులు వేసుకోకపోతే రోజువారీ జీవితంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కనుక ఇతర దుష్ప్రభావాలు లేకుండా చిన్న చిన్న చిట్కాలతో కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

ఆయుర్వేద వైద్యులు డాక్టర్ డిక్సా భావ్ సర్ సవలియా ఇన్ స్టాగ్రామ్ ద్వారా అసిడికి కొన్ని చికిత్సల గురించి తెలిపారు. వయసు పెరిగే కొద్దీ పిత్త గుణం ఆధిపత్యం చూపుతుంది. వాత, కఫ దోషాలు బాల్యంలో, ఇంకా వృద్ధాప్యంలో ఎక్కువ ఆధిపత్యంలో ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.

మనం తీసుకునే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని సావలియా పేర్కొన్నారు. ఈరోజుల్లో చాలా మంది కంటికి నచ్చింది లేదా రుచి బావుందని తినేస్తున్నారు. ఫలితంగా జీర్ణసంబంధ ఇబ్బందులు వస్తున్నాయి. అంతేకాదు, పెరిగిన ఒత్తిడి కూడా అసిడిటి సమస్య పెరగడానికి మరో కారణం. తగినంత శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం గురించి పట్టించుకోకపోవడం వంటివి కూడా కారణాలే అని అభిప్రాయపడ్డారు. 12 వారాల పాటు తీసుకోవాల్సిన ఆయుర్వేద చికిత్సల గురించి మూడు రకాల చిట్కాలను వివరించారు "శరీరంలో మాత్రమే కాదు మనసులో కూడా చేరిన పిత్తం తగ్గించి మీ అసిడిటీ సమస్య నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది" అని చెప్పారు.

### ధనియాల కషాయం

ఒక గ్లాసు అంటే దాదాపు 300 మి.లీ. నీళ్లు తీసుకొని దానిలో ఒక టేబుల్ స్పూన్ ధనియాలు, 5 పుదీనా ఆకులు, 15 కరివేపాకులు వేసి 5 నిమిషాల పాటు మరిగించాలి. తర్వాత ఈ కషాయాన్ని వడకట్టి పరగడుపున తీసుకోవాలి.

### సోంప్



ప్రతి భోజనం తర్వాత ఒక టీ స్పూన్ సోంఫ్ నమలడం ద్వారా కూడా కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం దొరుకుతుంది.

### రోజ్ టీ

ఒక కప్పు అంటే దాదాపు 150 మి.లీ. నీళ్లు తీసుకుని 3 నిమిషాల పాటు మరిగించాలి. దానికి కొన్ని ఎండు గులాబి రేకులను చేర్చి మూత పెట్టి ఉంచాలి. 5 నిమిషాల తర్వాత వడగట్టి తీసుకుంటే మంచిది. దీన్ని రాత్రి నిద్రకు అరగంట ముందు తాగితే మంచి గుణం కనిపిస్తుంది.

ఇలా.. 12 వారాల పాటు పైన సూచించిన చిట్కాలు పాటించి చూడండి. తప్పకుండా మీ సమస్య దూరం అవుతుందని ఆమె హామీ ఇస్తున్నారు. కొందరు క్రానిక్ అసిడిటీతో కూడా బాధ పడుతుంటారు. వీటికి ఆయుర్వేదంలో మంచి పరిష్కారాలు ఉన్నాయని ఆమె తన పోస్ట్ లో వివరించారు.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com